


www.jananinadam.com

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

సంపుటి: 1 సంచిక: 275 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | గురు వారం 01-05- 2025 | పేజీలు : 8 | వెల : రూ.2.00



## కోల్‌కతాలోని ఓ హోటల్‌లో ఘోర

# అగ్ని ప్రమాదం...

## 14 మంది మృతి

2వ పేజీలో...

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ కోల్‌కతాలోని ఓ హోటల్‌లో మంగళవారం అర్ధరాత్రి ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 14 మంది మృతి చెందారు. చాలా మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనపై కోల్‌కతా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మనోజ్ కుమార్ వర్మ మాట్లాడుతూ.. మంగళవారం రాత్రి 8.15 గంటల ప్రాంతంలో రితురాజ్ హోటల్ ఆవరణలో మంటలు చెలరేగాయి.




## తెలంగాణ ఇస్తే పదేళ్లు

# దోపిడీ చేశావ్

- మళ్లీ మమ్మల్నే విలన్ అంటావా
- కెసిఆర్ విమర్శలను తిప్పికొట్టిన సిఎం రేవంత్

2వ పేజీలో...

హైదరాబాద్,: భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్ర భారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు.



## జాతీయ భద్రతా సలహా బోర్డు చైర్మన్‌గా

# అలోక్ జోషి

2వ పేజీలో...

న్యూఢిల్లీ : జాతీయ భద్రతా సలహాదారు బోర్డ్ (ఎన్ఎస్ఎబి) చైర్మన్‌గా 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషిని కేంద్రం నియమించింది. పహల్గాం ఉగ్రదాడి ఘటనతో సరిహద్దు సంబంధాల దృష్ట్యా ప్రభుత్వం ఎన్ఎస్ఎబిని పునరుద్ధరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మాజీ వెస్టన్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పి.ఎం.సిన్హా, సదరన్ ఆర్మీ మాజీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఎ.కె.సింగ్ మరియు అడ్మిరల్ (రిటైర్డ్ ) మోంటి ఖన్నా, మాజీ దౌత్యవేత్త బి.వెంకటేష్ వర్మ, రిటైర్డ్ ఐపిఎస్ రాజీవ్ రంజన్ వర్మలను ఎన్ఎస్ఎబిలో కొత్త సభ్యులుగా నియమించినట్లు ఆ వర్గాలు తెలిపాయి. బుధవారం నిర్వహించిన భద్రతా వ్యవహారా లపై క్యాబినెట్ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది.



## అప్పన్న సన్నిధిలో..

# అపశృతి

2వ పేజీలో...

- గోడకూలి 8 మంది భక్తులు మృతి
- నిజరూప దర్శనం కోసం వచ్చి మృత్యువాత
- భారీ వర్షంతో తడిసిన గోడ కూలడంతో ప్రమాదం
- సహాయ కచర్యలను పర్యవేక్షించిన మంత్రులు
- మృతదేహాలు కెజిహెచ్‌కు తరలింపు
- క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స



2వ పేజీలో...

## గ్రూప్-1 వ్యవహారంపై టీజీపీఎస్సీ చైర్మన్‌కు

# బండి సంజయ్ లేఖ

- వారం రోజుల్లోగా సమగ్ర సమాచారం ఇవ్వాలని చైర్మన్‌కు విజ్ఞప్తి
- పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ అభ్యర్థుల ఆందోళన
- తమ సందేహాలు నివృత్తి చేయాలని బండి సంజయ్‌ను కోరిన పలువురు అభ్యర్థులు
- అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు స్పందించిన బండి సంజయ్



## తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాలు

# విడుదల

2వ...

## బాలికలదే పైచేయి

హైదరాబాద్,: తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మధ్యాహ్నం 2.15 గంటలకు రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. పది ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలురు 91.32 శాతం, బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత సాధించారు.



2వ పేజీలో...

## పాకిస్తాన్‌లో

# మండుతున్న ఎండలు..

## 50 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో ఎండలు మండుతున్నాయి. ఆ దేశంలో గత వారంలో దక్షిణ పాకిస్తాన్‌లో 48 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకా శం ఉందని.. బహుశా 50 డిగ్రీలకు చేరువలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పాకిస్తాన్ వాతావరణ శాఖ అంచనా వేసింది.





## కాళేశ్వరం తప్పంతా

# బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

## కుండబద్దలు కొట్టిన ఎన్ ఎస్ డీఏ నివేదిక

హైదరాబాద్, ఏప్రిల్ 30 : కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్ఏ నివేదికను విడుదల చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలపై అధ్యయనం చేసిన ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ తుది నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారికి ఎన్‌డీఎస్ఏ ఛైర్మన్ అనిల్ జైన్ ఇటీవల లేఖ రాశారు. బ్యారేజీల నిర్వహణ లోపాలే ఈ సమస్యలకు కారణమన్నారు. మేడిగడ్డలోని బ్లాక్‌లను పూర్తిస్థాయిలో పరీక్షించాలని నివేదికలో పేర్కొంది.

మేడిగడ్డ బ్యారేజ్ ఘటన: 2023 అక్టోబర్ 21 – మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాక్ 20 నంబర్ పిల్లరు కుంగిపోయింది.

2023 అక్టోబర్ 22 – కాళేశ్వరం చీఫ్ ఇంజినీర్, సీడీఓలు బ్యారేజీ కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందించింది.

2023 అక్టోబర్ 25 – నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందం ఇంజినీరింగ్ చీఫ్, ఎల్ అండ్ టీ బ్యారేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు బ్యారేజీ కుందిన ప్రాంతాన్ని పరిశీలించారు. అక్టోర్ 28వ తేదీన రామగుండం ఈఎన్సీ ఎన్డీఎస్ఏ బృందానికి బ్యారేజీ వివరాలు అందించారు.

## పాకిస్తాన్‌లో మండుతున్న ఎండలు..

మొదటిపేజీ తరువాయి...



2018 ఏప్రిల్ నెలలో పాకిస్తాన్‌లోని నవాబ్‌షాలో ప్రపంచంలోనే అత్యధికంగా 50డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.బహుశా ఈ ఏడాది కూడా 50 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వాషింగ్టన్ పోస్టు సూచించింది.ప్రపంచవ్యాప్తంగా ఏయే దేశాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు..: ప్రపంచవ్యాప్తంగా ఈ వారంలో 21 దేశాల్లో 110 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా. వాటిల్లో పాకిస్తాన్, ఇరాన్, కువైట్, సౌదీ అరేబియా, మౌరిటానియా, ఇండియా, ఇరాక్, ఖతార్, సూడాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఒమన్, దక్షిణ సూడాన్, బహ్రెయిన్, మాలి, సెనెగల్, చాడ్, ఇథియోపియా, నైజర్, ఎరిట్రియా, నైజీరియా, బుర్కినా, ఫాసోలు దేశాలు ఉన్నాయి. బుధ, గురువారాల్లో 49 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఇసిఎండబ్ల్యుఎఫ్ (యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం-రేంజ్ వెదర్ ఫోర్‌కాస్ట్స్) నివేదిక తెలిపింది. ఈ వారాంతానికి రెండు మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరిగి 50 డిగ్రీల మార్క్‌ను దాటే అవకాశం ఉందని ఎసిఎండబ్ల్యుఎఫ్ అంచనా వేసింది. ఇక చైనాలో కూడా వేడిగాలలు వీచే అవకాశం ఉందని తుర్క్మెనిస్తాన్, ఉజ్బెకిస్తాన్‌లలో 38 డిగ్రీల కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ఇసిఎండబ్ల్యుఎఫ్ పేర్కొంది.

# అప్పన్న సన్నిధిలో అపశృతి

విశాఖపట్నం,ఏప్రిల్ 30 : సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటుచేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయిం ది.ఈ ఘటనలో 8 మంది భక్తులు మృతి చెందారు. మరో 10 మం దికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సంఘటన ప్రదేశానికి చేరుకు న్న సహాయకసిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికితరలిస్తున్నారు. సింహాచలం చందనోత్సవం వేళ భారీ వర్షం కురియడంతో గోడకూలింది. ఈఘటనలో ఏడుగురు మృతి చెందారు. ప్రసాదం స్కీం కింద అక్కడ గోడ నిర్మించారు.అక్కడ అభివృద్ధి పనులు చేస్తున్నారు. అందులో భాగంగా గోడ కట్టారు. ఆ గోడ పక్కనుంచే రూ. 3 వందల టిక్కెట్ లైన్ ఉంది. బుధవారం తెల్లవారుజాము 2:30 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో గోడ కూలింది. ఆ ప్రక్క నుంచి క్యూ లైన్ నుంచి వెళుతున్న భక్తులపై గోడ పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మృతి చెందినట్లు- సమాచారం. క్షతగాత్రుల తరలింపుకు 17 అంబులెన్సులు ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు కొనసాగు తున్నాయి. వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ


మొదటిపేజీ తరువాయి...

ఎత్తున సింహగిరికి పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.



గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధరించారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందిన వారు. మృతుల వివరాలు..ఇలావున్నాయి. పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా, ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం, కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పు గోదావరి జిల్లా, గుజ్జరి మహాలక్ష్మి (65), హెబీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పిళ్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం, పిళ్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం.

# కాళేశ్వరం తప్పంతా బీఆర్ఎస్ ప్రభుత్వానిదే



2023 నవంబర్ 1న - నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణులు మేడిగడ్డ బ్యారేజీ కుంగడానికి కారణాలతో నివేదికను రూపొందించింది. నవంబర్ 4న తెలంగాణ ప్రభుత్వానికి సమర్పించింది.
2024 ఫిబ్రవరి 13న మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం, బ్యారేజీలను పరిశీలించి సమగ్ర నివేదిక అందించాలని రాష్ట్రప్రభుత్వం ఎన్డీఎస్ఏను కోరింది. కాళేశ్వరం మూడు బ్యారేజీలను పరిశీలించేందుకు ఎన్డీఎస్ఏ ఏడుగురు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసింది.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ పినాకి చంద్రఘోష్‌ను తెలంగాణ ప్రభుత్వం నియమించింది.ఏప్రిల్ 24, 2025న ఎన్డీఎస్ఏ కాళేశ్వరం ప్రాజెక్టుపై తుది నివేదిక సమర్పించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ...ప్రజాధనంతో నాణ్యత లేకుండా బ్యారేజీలను నిర్మించి ఘోరమైన మానవ నిర్మిత విపత్తును సృష్టించారని నివేదిక పేర్కొంది. బ్యారేజీ నిర్మాణంలో వైఫల్యం, క్వాలిటీ కంట్రోల్ లేకపోవడం, బ్యారేజీల ఆపరేషన్, మెయింటెనెన్స్ వైఫల్యాలను

మొదటిపేజీ తరువాయి...

ఎన్డీఎస్ఏ కమిటీ ఎత్తి చూపించింది.ఎన్‌డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కక్కుర్తి వల్ల రాష్ట్రానికి చాలా నష్టం జరిగిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా బీఆర్ఎస్ నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు.ఎక్కువ కమీషన్ల కోసం కక్కుర్తి పడి బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80 వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే, ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని తెలిపారు.వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తెచ్చారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే కూలిపోయింది. పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడిన ఎన్‌డీఎస్ఏపై బీఆర్ఎస్ నేతలు చౌకబారు విమర్శలు చేస్తున్నారు" - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఉత్తమ్ మాటలన్నీ అబద్ధాలే: కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ నివేదిక మీద మంత్రి ఉత్తమ్ మాటలన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ నివేదికలో ఎక్కడా చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభపై చర్చ జరుగుంతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారిందని హరీశ్‌రావు విమర్శించారు.

# తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

మొదటిపేజీ తరువాయి...

తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు-న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయా ల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

## గ్రూప్-1 వ్యవహారంపై టీజీపీఎస్సీ చైర్మన్‌కు బండి సంజయ్ లేఖ

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్,: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల వ్యవహారంపై నెలకొన్న వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ పరీక్షల నిర్వహణ తీరుపై సమగ్ర సమాచారాన్ని వారం రోజుల్లోగా అందించాలని కోరుతూ ఆయన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశంకు లేఖ రాశారు. గ్రూప్-1 పరీక్షల ప్రక్రియలో అవకతవకలు, లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ అభ్యర్థులు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రూప్-1 పరీక్షల విషయంలో తమకు అనేక సందేహాలున్నాయని, అవినీతి, అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే పలువురు అభ్యర్థులు ఇటీవల బండి సంజయ్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అభ్యర్థుల ఆందోళనను పరిగణనలోకి తీసుకున్న బండి సంజయ్, ఈ మేరకు టీజీపీఎస్సీకి లేఖ రాశారు. అభ్యర్థులు లేవనెత్తిన ప్రధాన సందేహాలను, ఆరోపణలను ఆయన తన లేఖలో ప్రస్తావించారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను వారం రోజుల్లోగా అందజేయాలని టీజీపీఎస్సీ చైర్మన్‌ను కోరారు.

## తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి...

బాలికలు బాలుర కంటే 2.94 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇక ఈ ఏడాది 4,629 స్కూల్స్ 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. రెండు పాఠశాలలు మాత్రం సున్నా శాతం ఫలితాలు పొందాయి. మహబూబాబాద్ జిల్లా 99.29 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, వికారాబాద్ జిల్లా 73.97 శాతంతో చివరి స్థానంతో సరిపెట్టుకుంది. తెలంగాణ గురుకుల పాఠశాలలు 98.79 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఎయిడెడ్, జడ్పీ, గవర్నమెంట్ స్కూల్స్ రాష్ట్ర సరాసరి ఉత్తీర్ణతా శాతం 92.78 కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించాయి. సీజీపీఏ విధానాన్ని తొలగించిన నేపథ్యంలో సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడింగ్స్ ఇచ్చారు. రాష్ట్రంలో మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలను జరిగిన విషయం తెలిసిందే. దాదాపు 5లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పది ఫలితాల కోసం 'నమస్తే' వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఫలితాల కోసంవెబ్‌సైట్ (బ్లూ కలర్ లింక్‌పై)పై ఒకసారి క్లిక్ చేస్తే సరిపోతుంది.

# సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

**మృతులు కుటుంబాలకు సానుభూతి**

**2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ**

**ఘటన విచారకరమన్న కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్**

న్యూఢిల్లీ,ఏప్రిల్30 : సింహాచలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్ము,ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో దురదృష్టకర ఘటన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు.

# సింహాచలం ఘటనపై పవన్ తదితరుల విచారం

## ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్న లోకేశ్

అమరావతి,ఏప్రిల్30 : సింహాచలంలో గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు మృతిచెందినట్లు- తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చందనోత్సవ సమయాన ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో జనసేన పార్టీ పోస్ట్ చేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నాను. భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించానని పవన్ పేర్కొన్నారు. సింహాచలం ఆలయం వద్ద జరిగిన దుర్ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి నారా లోకేశ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని వివరించారు. సింహాచలం దుర్ఘటనపై భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్యూలైన్‌లో ఉన్న ఏడుగురు మృతిచెందడం బాధాకరమన్నారు. చందనోత్సవ సమయాన ఘటన జరగడం దురదృష్టకరమంటూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సింహాచలం ప్రమాదంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి, ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తి కి 3 రోజుల జైలు శిక్ష



గోదావరిఖని : రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్&డ్రైవ్ లో దొరికిన 15 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా 28,000/- రూపాయల జరిమానా విధించారు. రెండవసారి పట్టుబడిన గాదె సమ్మయ్య కు 03 రోజుల జైలు శిక్ష విధించారు. పట్టణ ప్రజలకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడితే జైలు శిక్ష పడుతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు జి. హరి శేఖర్, బి. సంతోష్ కుమార్ మరియు ఎన్. రామరాజు మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఉన్నారు

## కోల్‌కతాలోని ఓ హెూటల్‌లో ఘోర అగ్ని ప్రమాదం..

మొదటిపేజీ తరువాయి...

హెూటల్లో ఉన్న పలువురు భవనం కిటికీలు, ఇరుకైన గోడల నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. మరికొంతమంది నాలుగో అంతస్తు నుంచి కిందకు దూకి గాయపడ్డారు. ఈ ప్రమాదంలో 14 మంది మృతదేహాలను వెలికి తీశామని.. చాలామందిని రక్షించినట్లు ఆయన తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయినప్పటికీ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనపై దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని మనోజ్ కుమార్ తెలిపారు. ఈ భారీ అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియదేని ఆయన మీడియాకు వెల్లడించారు. బహుశా షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. భవించాయని అనుమానిస్తున్నట్లు చెప్పారు.
కోల్‌కతా మేయర్ ఫిర్హాద్ హకీమ్, పోలీస్ కమిషనర్ మనోజ్ వర్మ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత్ మజుందార్ ప్రమాదంపై సంతాపం ప్రకటించారు. భవిష్యత్తులో ఇలాంటి విషాదకరమైన సంఘటనలు జరగకుండా అగ్నిమాపక భద్రతా చర్యలను క్షుణ్ణంగా సమీక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శుభాంకర్ సర్కార్ ఈ సంఘటనపై స్పందించారు. కోల్‌కతా కార్పొరేషన్‌పై మండిపడ్డారు. ఈ విషాదకర సఘటనపై ఆయన విచారం వ్యక్తం చేశారు. చాలా మంది ఇప్పటికీ భవనంలో చిక్కుకున్నారని.. కనీస భద్రత లేదని.. కార్పొరేషన్ ఏమి చేస్తుందో నాకు తెలియదంటూ మండిపడ్డారు.

## బసవేశ్వర చరిత్ర భావితరాలకు అందించాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిది30:** హైందవ మతాన్ని సంస్కరించిన బసవేశ్వరుడి చరిత్ర భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ బసవేశ్వర జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ తో కలిసి హాజరై బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోని కర్ణాటక రాష్ట్రంలో బాగేవాడి గ్రామంలో జన్మించిన బసవేశ్వరుడు 12 వ శతాబ్దంలో హైందవ మతాన్ని సంస్కరించిన వారిలో ప్రముఖుడని తెలిపారు. సమాజంలో కుల వ్యవస్థ, వర్ణ విభేదాలు, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని,లింగాయత ధర్మం స్థాపించి వచన సాహిత్యంతో కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ఏకం చేశారని అన్నారు. బసవేశ్వరుడు తన వచనాలను సులువుగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో బోధించేవారని, ఇలాంటి మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలిబిన్ అహ్మద్, వెనుకబడిన తరగతుల సంఘాల నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి30:** సమాజంలో కుల వ్యవస్థను వ్యతిరేకించి ఆధ్యాత్మికతను ప్రేరేపించిన మహనీయుడు బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడి జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై విశ్వగురు బసవేశ్వరుని చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 12వ శతాబ్దపు సాధువు, సామాజిక సంస్కర్త, బసవేశ్వరుడు పుట్టినరోజును బసవ జయంతిగా జరుపుకుంటున్నామని, బసవేశ్వరుడు కుల వ్యవస్థను వ్యతిరేకించడమే కాకుండా పనిని ఆరాధించమని, ఏమీ ఆశించకుండా సమాజానికి సేవ చేయాలని తెలపడం జరిగిందని, అనుభవ మంటపం అనే ఆధ్యాత్మిక వేదికను స్థాపించి సమానత్వం, సామాజిక న్యాయం అందరికీ అందేలా కఋషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భూభారతి నూతన చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి30:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంను, ఇందులో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ (షాది ఖాన) నందు భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనిత,తహశిల్దార్ రఫతుల్లా లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా రైతులకు భూమిపై హక్కు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల పూర్తి వివరాలతో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు సమగ్ర విచారణ జరిపి పట్టా చేయడం జరుగుతుందని తెలిపారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులో నమోదు చేయడం జరుగుతుందని, పాసు పుస్తకాలలో భూమి పటం నమోదు చేయడం జరుగుతుందని, భూ సమస్యల పరిష్కారానికి 2 అంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక మండలాన్ని ఎంపిక చేసి మండలంలోని అన్ని రకాల సమస్యలను తెలుసుకొని జూన్ 2వ తేదీ వరకు పరిష్కరించడం జరుగుతుందని, సంబంధిత పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని,మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి ఆగస్టు 15వ తేదీ లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతు ప్రయోజనం దిశగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## నిషేధిత, నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిది30:** రైతులకు నిషేధిత, నకిలీ పత్తి విత్తనాలు విక్రయించినట్లయితే సంబంధిత షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, విత్తనాల విక్రయ డీలర్లతో వానాకాలం సంసిద్ధత, నిషేధిత పత్తి విత్తనాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రైతులు వానాకాలం సీజన్ కు సంసిద్ధమవుతున్నారని, జిల్లాలో 70 శాతం పత్తి సాగు కుంటునందున రైతులకు కల్తీ, నిషేధిత పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితులలో విక్రయించరాదని, నిబంధనలు ఉల్లంఘించి విక్రయించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నో ఆశలతో రైతు సాగుపై పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తాడని, ఈ పరిస్థితులలో పత్తి విత్తనాలు మొలకెత్తకపోతే ఆ కుటుంబం అప్పులలో దిగజారిపోతుందని అన్నారు. జిల్లాలోని విత్తన విక్రయ షాపుల యజమానులు ప్రభుత్వ అనుమతి పొందిన, గుర్తింపు ఉన్న కంపెనీల విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విత్తనాలు, మందుల కృత్రిమ కొరత సఋష్టించవద్దని, అధిక ధరలకు విక్రయించకూడదని, ప్రతి షాపు యజమాని షాపులో స్టాకు రిజిస్టర్, ధరల పట్టిక, రసీదు రిజిస్టర్, ఈ -పాస్ మిషన్ తప్పకుండా నిర్వహించాలని, నిబంధనలు పాటించని వారిపై కంపనీల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దు జిల్లా అయినందున సరిహద్దు ప్రాంతంలో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారుల తో విధులు నిర్వహించడం జరుగుతుందని, అక్రమ రవాణా జరగకుండా విస్తృతస్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు పత్తి విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని, విత్తనాలు విక్రయించే సమయంలో రైతులకు రసీదులు అందజేయాలని, మందుల కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. డివిజన్ లో పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం ద్వారా నకిలీ, నిషేధిత పత్తి విత్తనాల విక్రయాన్ని నియంత్రిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వ్యవసాయ సంచాలకులు మనోహర్, పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిది30:** యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు, మిల్లులు, గోదాములకు తరలింపు, కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు, అకాల వర్షాలు, ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ యాసంగి 2024-25 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇందు కొరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా త్రాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్, గోని సంచులు, టార్పాలిన్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు, గోదాములకు వెంటనే తరలించాలని సూచించారు. అకాల వర్షాలు, వడగాలులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సి ఎం ఆర్ డిఫాల్టర్ రైస్ మిల్లులపై చర్యలకు ఉపక్రమించాలని తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాను 34 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో ఇప్పుడే వరి కోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు. మే నెల మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే అవకాశం ఉందని, కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ కవర్లు, గోనె సంచులు అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం షామియానా, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్, అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అకాల వర్షాలు, వడగాలుల పట్ల తగు చర్యలు తీసుకుంటున్నామని, బ్యాంకు గ్యారంటీలు సమర్పించిన మిల్లులకు ధాన్యం పంపించడం జరుగుతుందని తెలిపారు. గత సీజన్ సిఎంఆర్ బియ్యం అందించని ఇల్లులపై సమీక్షిస్తామని, సన్న బియ్యం పంపిణీ నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు నరసింహస్వామి, వినోద్, మార్కెటింగ్ శాఖ అధికారి అస్నక్ హుస్సేన్ న్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సివిల్ సర్వీసెస్ పరీక్ష కొరకు మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ నదీమ్ కుద్దుసి**

**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిది30:** యు పి ఎస్ సి - సి ఎస్ ఏ టి 2026 (సివిల్ సర్వీసెస్) పరీక్ష కోసం 2025 - 26 విద్యా సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 100 మంది మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ నదీమ్ కుద్దుసి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం సీట్లు, అన్ని రిజర్వుడ్ కేటగిరీలలో వికలాంగులకు 5 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులు ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపిక పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన ఉంటుందని తెలిపారు. సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ లో ప్రవేశం కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని ప్రొఫెషనల్/ సాధారణ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థులు మే 1వ తేదీ నుండి ఆన్లైన్ లో %https://cet.cgg.gov.in, www.tmreistelangana.cgg.gov.in% వెబ్ సైట్ ద్వారా మే 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని, జూన్ 5వ తేదీన జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నీట్ పరీక్ష నిర్వాహణ కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిది30:** మే నెల 4వ తేదీన జిల్లాలో జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 287 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. నీట్-2025 పరీక్ష సంబంధిత వివరాలు, సహాయం, సందేహాల నివృత్తి కొరకు కంట్రోల్ రూమ్ నం.6304686505 ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకోరాలి



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి30:** రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు.యాసంగి 2024-25 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఎలాంటి తప్ప, తాలు,మట్టి గడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, ఇందు కొరకు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న ప్యాడి క్లీనర్స్, తేమ పరికరాలు, హస్క్ రిమూవర్ తదితర వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు నేటికీ 332 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 138 కేంద్రాల ద్వారా 24603 టన్నుల ధాన్యం 2724 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి, 8.47 కోట్ల రూపాయలు చెల్లింపు చేయడం జరిగిందని తెలిపారు. వేసవి దఋష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద నీడ, తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

## పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి సన్మానం



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి30:** ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం పాటు పనిచేసి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా తహసీల్దార్ సంగోజు విజయానందం, ఆఫీస్ సబార్డినేట్ కాసావార్ లక్ష్మణ్ లను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధులలో శ్రద్ధ, నిబద్ధతతో సేవలు అందించడం అభినందనీయమని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడిపేటలో అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించిన కుష్బూ గుప్తా ఐఏఎస్

జననినాదం,ఉట్నూర్30: కుష్బూ గుప్తా ఐఏఎస్, ప్రాజెక్టు ఆఫీసర్ (పిఒ), ఐటిడిఏ మంగళవారం గుడిపేట గ్రామాన్ని సందర్శించి తిర్యాని మండలంలో వాసన్ సంస్థ ఆధ్వర్యంలో ఎల్ఐసి,హేఫైఎల్ సహకారంతో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పివోసంగమేశ్వర ఉమ్మడి నీటి వినియోగదారుల సంఘం ఏర్పాటుచేసిన సోలార్ ఇరిగేషన్ వ్యవస్థను పరిశీలించారు. ఈ వ్యవస్థ ద్వారా 24.30 ఎకరాల భూమిలో 17 మంది రైతులు రబీ పంటల సాగు కోసం రక్షక తడులు వేయగలుగుతున్నారు. అలాగే సోలార్ మొబైల్ కార్ట్ పనితీరును కూడా వివరంగా పరిశీలించారు. తరువాత వాసన్ ప్రతినిధులు నాటు కోళ్ల పెంపకం, ప్రకృతి వ్యవసాయ విధానాలు, పోషణ వనితల ద్వారా నిర్వహిస్తున్న పోషకాహార అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. లబ్దిదారులు ఈ కార్యక్రమాల వల్ల తమ జీవనోపాధిలో వచ్చిన మార్పులను పివోతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కుష్బూ గుప్తా ఐఏఎస్ గ్రామ



పెద్దలను, వాసన్ సంస్థను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఐటిడిఏ నుండి సంపూర్ణ మద్దతు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పి హేచ్ఓ,డిఈ ఐటిడిఏలు, జిల్లా మేడి మోతీరం, గిన్నెదారి రాయ్ సెంటర్ సర్ మేడి ఆడ తాను,సిపిఫ్ సంస్థ ప్రతినిధులు పాల్గోన్నారు.

# నిల్వ ఉన్న రైస్‌మిల్లులపై చర్యలు..

### రికార్డుల తనిఖిలో తహసీల్దార్ రజినీకుమారి

రామాయంపేట, ఏప్రిల్ 30 : రైస్ మిల్లులకు వచ్చిన ధాన్యం నిల్వ ఉంచవద్దని.. వెంటనే ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని రామాయంపేట తహసీల్దార్ రజినీకుమారి రైస్ మిల్లర్లకు సూచించారు. ఇవాళ రామా యంపేట పట్టణ శివారులో ఉన్న బాలాజీ రైస్‌మిల్లును తహసీల్దార్ రజినీకుమారి తనిఖీ చేశారు. అనంతరం ఆమె వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. రైస్‌మిల్లులో ధాన్యం నిల్వ ఉంచకూడదని రైస్ మిల్ యజమానికి సూచించారు. లారీ మిల్లుకు రాగానే వెంటనే అన్‌లోడ్ చేసి రికార్డులో నమోదు చేయాలన్నారు. మండల వ్యాప్తంగా ఎక్కడా కూడా రైస్‌మిల్లులో ధాన్యం ఉండవద్దన్నారు. నిల్వ ఉన్న రైస్‌మిల్లులపై చర్యలు తీసుకో వడం జరుగుతుందని తహసీల్దార్ రజినీకుమారి హెచ్చరించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్న



అన్నీ రైస్‌మిల్లులను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఎలాటి ఇబ్బందులు లేవని.. అన్ని వసతులను కల్పిస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ.గౌస్, తదితరులు ఉన్నారు.

# సెక్యూరిటీ చెక్ పోస్ట్ ను ప్రారంభించిన జియం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఏప్రిల్ :30 : ఇల్లందు ఏరియా లోని జే.కే.ఓ.సి. ఖమ్మం రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన సెక్యూరిటీ చెక్ పోస్ట్ ను ఏరియా జియం వి.కృష్ణయ్య ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ కోయగూడెం నుండి ఇల్లందు సి.హెచ్.పి కి బొగ్గు రవాణా చేయు టిప్పర్ మరియు బాడిలారిల ను తనిఖీ చేయడంలో బాగంగా సెక్యూరిటీ సిబ్బంది అనుగునగా చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు అలాగే ఈరోజు నుండి కోయగూడెం నుండి వచ్చే బొగ్గు లారీలు తప్పనిసరిగా ఈ చెక్ పోస్ట్ నందు ఇన్ మరియు అవుట్ ఎంట్రీ చేసుకోవాలని లేనియెడల అట్టి బండిని సిహెచ్ పి నందు అన్లోడ్ చేయబడదని అలాగే కోయగూడెంలో లోడు ఇవ్వబ డదని అన్నారు




కావున బొగ్గు లారీ డ్రైవర్లు తప్పనిసరిగా ఈ చెక్ పోస్ట్ లో ఎంట్రీ చేయించుకోవాలని లేనియెడల తగు చర్యలు తీసుకోబ డతాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఓ.టు జీ.ఎం రామస్వామి, డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, జే.కే.ఓ.సి పి.ఓ. కృష్ణ మోహన్,ఏరియా సెక్యూరిటీ అధికారి వి.అంజిరెడ్డి, రామదాస్, జూనియర్ ఇన్స్పెక్టర్ సంక గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి డి.వెంకటేశ్వర్లు, ప్రతినిధ్య సంఘం పిట్ కార్యదర్శి ఎల్.వీరన్న, ఇతర అధికారులు మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాల్లో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



మెట్‌పల్లి ఏప్రిల్ 30: మండలం లోని సత్తెక్కపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు జువ్వాడి కృష్ణారావుకు తీర్థ ప్రసాద వితరణ చేసి, వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ, గ్రామ అభివృద్ధి కమిటీలు జువాడి కృష్ణారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మెట్ పల్లి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, స్థానిక మాజీ సర్పంచ్ ఆరెళ్ళ రాజా గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకటేష్, శంకర్, నేమూరి భూమయ్య, భూమేశ్వర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినం

మే డే!.. కార్మిక దినోత్సవం.. ప్రతి ఏడాది మే 1 వ తేదీ నాడు జరుపుకునే స్మారక దినం. చాలా దేశాలలో మే దినం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవం తో ఏకీభవిస్తాయి. ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం మరియు కార్మికుల ఐక్యతను గర్విస్తాయి.కొన్ని పురాణగాథలు కొన్ని రోజులను పండుగలుగా మార్చాయి. కొన్ని జాతీయ సంఘటనలు ఆ సమాజానికి పర్వదినాలు అవుతాయి. కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారు. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. తమ హక్కుల కోసం రక్తార్పణం చేసి కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికి కొత్త వెలుగులు అందించిన చరిత్ర మే డే కు ఉంది. అందుకే నాడు కార్మికులు 8 గంటల పనిదినం కోసం పోరాడారు. ప్రాణాలు సైతం త్యాగం చేసి కార్మిక ప్రపంచానికి చీకటిని చెరిపేసి వెలుగునందించారు. వారి పోరాటం నేటి సమాజానికి సైతం స్ఫూర్తిమంతం.. 19వ శాతాబ్దంలో పెట్టుబడిదారులు కార్మికులను చేస్తున్న దోపిడీని గ్రహించి మార్క్సిస్టు మూల పురుషుడు కార్ల్ మార్క్స్ ప్రపంచ కార్మికులారా ఏకం కండి... పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప... అని ఇచ్చిన నినాదానికి కార్మికుల నుంచి ఉవ్వెత్తున స్పందిన వచ్చింది. ఇంగ్లాండ్ యురోపియన్ దేశాల్లో పారిశ్రామిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో అటు కార్మిక రంగం అంతేవేగంగా విస్తరించింది. ఈ పారిశ్రామిక విప్లవం ప్రారంభ దినాల్లో శ్రామికులను యాజమాన్యాలు, బానిసల్లా పనిచేయించుకునే వారు. కార్మికులకు కనీస సౌకర్యాలు, తగిన వేతనం, కల్పించకపోగా రోజుకు 18- 20 గంటలు పనిచేయించే వారు. దీంతో కార్మికులు మొదటిసారిగా 1806లో తిరుగుబాటుకు చేశారు. బ్రిటన్‌లో ప్రారంభమైన ఈ తిరుగుబాటు ఆమెరికా సంయుక్త రాష్ట్రాలతో పాటు యూరప్, ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాలకు పాకింది. 8 గంటలు పనిదినం, 8 గంట నిద్ర, 8 విశ్రాంతి కావాలంటూ అటు యూరప్ లోను, ఇటు అమెరికాలోని కార్మికులు ఉద్యమించారు. ఈ తిరుగుబాటు మొత్తానికి అమెరికా ఫెడరేషన్ ఆఫ్ లేబర్స్ యూనియన్ నాయకత్వం వహించింది.చికాగో నగరంలో 1886మే 1న హే మార్కెట్ ప్రాంతంలో కార్మికుల హక్కుల కోసం భారీ నిరసన ప్రదర్శన జరిపారు. ఈ ర్యాలీని చెదరగొట్టేందుకు అమెరికా ప్రభుత్వం పోలీసులను ఉసిగొల్పింది. దీంతో రెచ్చిపోయిన పోలీసులు ప్రదర్శనపై కాల్పులు జరిపారు. నలుగురు కార్మికులు తుపాకీ తుటాలకు బలయ్యారు. కాల్పులకు వ్యతిరేకంగా మే 4న మరో నిరసన సభ ఏర్పాటు చేశారు. ఈ సభనూ చెదరగొట్టే ప్రయత్నంలో పోలీసులు మరోసారి ప్రతాపాన్ని చూపారు. స్వైర విహారం చేశారు. దీంతో చికాగో లోని హే మార్కెట్ రక్తంతో పూర్తిగా తడిసి ముద్దైంది. అక్కడే ఆవిర్భవించింది ఈ అరుణపతాకం. ఆ విధంగా మే 1 ప్రపంచ కార్మిక వర్గ విప్లవపోరాట ఉద్యమ చరిత్రలు రక్తాక్షారాలతో లిఖించదగింది. ఆనాటి పోరాటాలు ఒక్క చికాగో నగరమేగాక ప్రపంచం నలుమూలల వ్యాపించాయి. ఆ రకంగా మొదలైన మే డే నాటి నుంచి మన దేశంలో వామపక్షాల ఆధ్వర్యంలోని కార్మికులు, ఉత్సవాలను జరుపుతున్నారు. నాటి నుంచి నేటి వరకు అనేక రూపాల్లో కార్మికులు తమ పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నారు. చభారతదేశంలో...భారతదేశంలో చికాగో కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్ణీత పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటివరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూడా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. అయితే అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. కాబట్టి ఆ సంఘటన ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు. 1923లో మొదటిసారి మన దేశంలో 'మే డే'ను పాటించారు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటినుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే'ను పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు.ముఖ్యంగా ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10, 12 గంటలు పనిచేయిస్తున్నారు. 1886లో ఆరంభమైన ఈ ఉద్యమం నేటికీ కార్మిక కర్తవ్యాల్ని తెలియజేస్తోంది. మార్కెట్ శక్తుల శ్రమ దోపిడీపై నిలదీయాల్సిన సమన్నం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరియాలి. ఈరోజు మే డే మనందరిలో కొత్త స్ఫూర్తిని రగిలించాలి. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు మొదలైన పీడక వర్గాలు శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాలి. ఈ మేడే మనకు కొత్త స్ఫూర్తినిస్తుందని ఆశిద్దాం.

# జూలపల్లి లో పలువురికి సన్మానం..



కమాన్ పూర్ ఏప్రిల్ 30: పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో గొల్ల కురుమలు పలువురిని బుధవారం సన్మానించారు. గత వారం రోజుల నుండి బీరన్న ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో భాగంగా జూలపల్లి గ్రామ తాజా, మాజీ సర్పంచ్ బోల్లపల్లి శంకర్ గౌడ్ ని మరియు లైన్స్ క్లబ్ చైర్మన్ సానా రామకృష్ణారెడ్డి ని జూలపల్లిగొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో సాల్వాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్ము గోపాల్ , కొమ్ము వెంకన్న, కొమ్ము రాజయ్య, కొమ్ము కొమురయ్య, బండ సాయి శంకర్, కొమ్ము కుమార్,జంగిలికుమార్, మాదాసు మహేష్, నరే పర్వతాలు, బండ రాయలింగు, మారబోయిన ముత్యాలు, కొమ్ము రాయమల్లు,కోహెడ శ్రీనివాస్ మరియు గొల్ల కురుమ సంఘం సభ్యులు అందరు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి
## తాసీల్దార్ గుగులోతు ప్రసాద్



కట్టంగూర్, ఏప్రిల్ 30 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని నల్లగొండ జిల్లా కట్టంగూర్ తాసీల్దార్ గుగులోతు ప్రసాద్ నిర్వాహకులకు సూచించారు. బుధవారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి అధికారులు, రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంటా వేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించి వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలన్నారు. మిల్లుల్లో వెంటనే ధాన్యం దిగుమతులు అయ్యే విధంగా, లారీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాంటాలో లేడా వస్తే నిర్వాహకులు, అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు తమ ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారు. కేంద్రాల్లో గోనె సంచులు, పట్టాలు అందుబాటులో ఉంచి రైతులకు సౌకర్యాలను కల్పించాలని నిర్వాహకులకు సూచించారు.

# మరోసారి సేకరణ తప్పదా

విజయవాడ, ఏప్రిల్ 30,: నవ్యాంధ్ర రాజధానిని నభూతో న భవిష్యత్ అన్న రేంజ్‌లో నిర్మిస్తామంటోంది కూటమి ప్రభుత్వం. ప్రధాని మోదీతో అమరావతి రీ లాంచ్‌కు ప్లాన్ చేసిన ఏపీ సర్కార్ రూ.77వేల కోట్ల పనులు ప్రారంభించేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే రాజధానిలో రెండో విడత భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్దమైంది. భూ సమీకరణ విధానంలో భూములు ఇచ్చేందుకు సిద్దమైన గ్రామాల్లో సభలు నిర్వహిస్తుంది. మరో పది వేల ఎకరాలను మలి విడతలో సమీకరిం చుకునేందుకు ఆయా గ్రామాల్లో ప్రాధమిక సమావేశాలను పూర్తి చేసింది. అమరావతి మండలంలోని మూడు గ్రామాల సభల్లో భూములు ఇచ్చేందుకు సిద్దమే అంటూనే పలు సమస్యలను ప్రభుత్వం ముం దుంచారు. అత్యధికులు అభిప్రాయం ప్రకారమే ముందడుగు వేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంటుంది.అమరావతి రాజధాని నిర్మాణం కోసం గతంలో ముప్పై నాలుగు వేల ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. ఆ భూముల్లో అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఊపందుకున్నాయి. ఇదే సమయంలో రాజధానిలో రైల్వే లైన్ ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్డు, పోలవరం, బనకచర్ల ప్రాజెక్ట్‌ల కోసం అమరావతి మండలంలోని పలు గ్రామాల్లో భూసేకరణ చేయాల్సి ఉంది.అమరా వతి మండలంలోని వైకుంఠపురం, యండ్రాయి, పెద మద్దూరు, కర్లపూడి గ్రామాల్లో రైతులు భూములిచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ క్రమంలోనే రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించింది. ఈ నాలుగు గ్రామాల్లో కలిసి పది వేల ఎకరాల భూమి ఉంది. వీటిల్లో వైకుంఠపురం, యండ్రాయి, పెదమద్దూరు గ్రామాల్లో గ్రామ సభలు పూర్తయ్యాయి. అత్యధిక శాతం మంది రైతులు భూములిచ్చేందుకు సిద్దంగానే ఉన్నట్లు చెప్పారు. ఈ గ్రామ సభల్లో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తో పాటు సత్తెనపల్లి ఆర్డివో రమాకాంత్ రెడ్డిపాల్గొన్నారు. భూసేకరణ విధానంలో భూములిస్తే రైతులు నష్టపోతారని భూ సమీకరణవిధానంలో పొలాలు అప్పగిస్తే మేలుజరుగుతుందన్న అభిప్రాయాన్నిఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యక్తం చేశారు.రాజధాని అవసరాల కోసం భూములిచ్చేందుకు తాము సిద్దంగానే ఉన్నామని, తమ డిమాండ్స్ కూడా ప్రభుత్వం విని పరిష్కారం చూపాలని రైతులు అధికారులతో చెప్పారు. గ్రామ కంఠం నుండి 500 మీటర్ల వెలుపలనే భూ సమీకరణ చేయాలన్నారు. రోడ్డు వెంట భూముల అధిక విలువైనవని వాటికి రాజధానిలో ఇచ్చిన జరీబు భూముల ప్యాకేజ్ ఇవ్వాలన్నారు. తమకు కోర్ క్యాపిటల్లోనే భూ కేటాయింపులు ఉండేలా చూడాలన్నారు. వైకుంఠపురంలో ఇనాం భూముల సమస్యను ముందుగా పరిష్కరించి ఆ తర్వాతే భూ సమీకరణ చేయాలని కొంతమంది సూచించారు.మొత్తం మీద రైతుల నుండి సానుకూలత వ్యక్తం కావడంతో ప్రభుత్వం ముందడుగు వేయనుంది. ఈ నాలుగు గ్రామాల ద్వారానే దాదాపు పదివేల ఎకరాల భూమి ప్రభుత్వానికి సమకూరనుంది. అయితే రెండో విడతలో భాగంగా ఏకంగా నాలుగు వేల ఎకరాలు సేకరించాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో రానున్న రోజుల్లో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఆయా గ్రామాల రైతులు ఇప్పటి నుండే చర్చించుకుంటున్నారు.

# పవన్ ట్యూన్ అయిపోయారే..



విజయవాడ, ఏప్రిల్ 30,: జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం కానీ అసలు విషయం బోధపడలేదు. అంతకు ముందు పాలనతో పాటు సంక్షేమ పథకాలపైనే మాత్రం కాకుండా శాంతి భద్రతలు వంటి అంశాలపై కూడా ఊగిపోతూ ప్రసంగాలు చేసిన జనసేనానికి అధికారంలో ఉంటే తప్ప అర్థం కావడం లేదు. పరిమితులు, చట్టప్రకారం తీసుకోవా ల్సిన చర్యలతో పాటు తాను సులువుగా చేయాలని భావించిన సమస్యలను పరిష్కరించడం అంత తేలిక కాదని గుర్తించారు. అందుకే ఆయన ఈ మధ్య కాలంలో అంటే దాదాపు పదినెలల నుంచి మౌనంగానే ఎక్కువగా ఉంటున్నారు. ఈ పరిస్థితి పవన్ కల్యాణ్ పై పెట్టుకున్న ఆశలు, ఎన్నికలకు ముందు ఉన్న ఇమేజ్ చాలా వరకూ తగ్గినట్లయింది సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే ఖజానాలో డబ్బులు కావు. డబ్బులు ఊరికే రావని అర్థమయింది. అలాగే అప్పులు కూడా అంత తేలిగ్గా పుట్టవని కూడా తెలిసింది. అధికారంలోకి వస్తే అది చేస్తాం, ఇది చేస్తామని చెప్పినా తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడం అంత సులువు కాదని అర్థం కావడం వల్లనే పవన్ కల్యాణ్ ఎక్కువగా మౌనాన్ని ఆశ్రయించారంటున్నారు. పవన్ కల్యాణ్ జనసేన పార్టీని పెట్టి పదేళ్లు దాటి పోయినా ఆయనకు మొన్నటి వరకూ ఒక క్లీన్ ఇమేజ్ ఉండేది. పవన్ కల్యాణ్ అధికారంలోకి వస్తే ఏదో చేస్తారన్న నమ్మకం ఇటు కాపు సామాజికవర్గంలోనూ, అటు పార్టీ క్యాడర్ లోనూ బలంగా ఉండేది. ఇచ్చిన మాట ఖచ్చితంగా అమలు చేస్తారని, పవన్ మాట తప్పరని భావించేవారు కానీ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ బాధ్యతలను చేపట్టిన తర్వాత కూడా ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోతున్నారన్న బాధ ఎక్కువగా ఉంది. అదే సమయంలో టీడీపీ నుంచి పదవులను రాబట్టుకోవడంలోనూ కొంత వెనకబడి ఉన్నారని జనసేన నేతలు అంటున్నారు. కూటమి ప్రభుత్వంలో టీడీపీదే పై చేయి అయినప్పటికీ పట్టుబట్టి సాధించుకునే తత్వాన్ని పవన్ కల్యాణ్ కోల్పోయినట్లు కనిపిస్తుందని సొంత పార్టీ నేతలే అంటున్నారు. అందుకే పది నెలలు దాటుతున్నా ఇప్పటి వరకూ ముఖ్య నేతలకు నామినేటెడ్ పదవులు కానీ, మరో కీలకమైన పదవులు కానీ లభించడం లేదని వాపోతున్నారు. ఇలాగే కొనసాగితే తాము నమ్ముకుని పార్టీలో ఉన్నందుకు పవన్ కల్యాణ్ ఇలా రాజీపడి తమను ఇబ్బంది పెడితే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడైనా జరగొచ్చుట అధికారంలోకి వచ్చిన తర్వాతే... అయితే పవన్ కల్యాణ్ కు అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మొత్తం అర్థమయిందని, ఆయన అంతా తెలుసుకున్న తర్వాత మాత్రమే అనుభం కలిగిన నేత చంద్రబాబు డైరెక్షన్ లోనే వెళ్లడం మంచిదని ఆయన భావిస్తున్నారని జనసేన ముఖ్యనేతలు కొందరు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించగలిగేది చంద్రబాబు మాత్రమేనని గట్టిగా నమ్మిన పవన్ కల్యాణ్ అందుకు అనుగుణంగా ట్యూన్ అయిపోయారని, మనం ఇబ్బంది పెట్టినా ప్రయోజనం లేదని గ్రహించిన తర్వాతనే మౌనంగా ఉంటున్నారని చెబుతున్నారు. అయితే బయట ఉన్న వారికి మాత్రం పవన్ కల్యాణ్ పూర్తిగా ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయారని అంటున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ కు అధికారంలోకి వచ్చిన తర్వాత కానీ అసలు విషయం అర్థం కాలేదన్నది మాత్రం వాస్తవం.

# గురు, శిష్యుల ఎదురు చూపులు

గుంటూరు, ఏప్రిల్ 30: టీడీపీలో సీనియర్ నేతలకు చోటు దక్కే అవకాశం లేదు. ఇకపై అందరూ యువకులే ముందుండి పాలిటిక్స్ ను నడపాలని సైకిల్ పార్టీ అధినాయకత్వం భావిస్తుంది. అందుకే చాలా మంది సీనియర్లు టీడీపీలో పదవులు రాక కేవలం పార్టీ పదవులకే పరిమితమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అలాంటిది పార్టీలు మారి వచ్చిన వాళ్లని అసలు ఎందుకు నమ్ముతారు? ఎందుకు చేరదీస్తారు? వాళ్లేమీ స్వతహాగా ఓటు బ్యాంకు ఉన్న నేతలు కాదు. అలాగే స్వయంప్రకాశిత నేతలు కూడా కాదు. అలాంటి వారిని ఎందుకు కేర్ చేస్తారు. అలాంటిది వయసుడిగిపోయి, పార్టీలు మారి.. మారి వచ్చిన వాళ్లను టీడీపీ నాయకత్వం ఎందుకు దగ్గరకు తీసుకుంటుంది.సీనియర్ నేతకు కష్టాలే... ఆంధ్రప్రదేశ్ లో సీనియర్ నేత డొక్కా మాణిక్యవరప్రసాద్ రాజకీయ పరిస్థితి కూడా ఇలాగే తయారైంది. ఉన్న సీనియర్ నేతలకే చోటు చిక్కడం లేదు. పట్టు లేదు. ఇప్పుడు పార్టీలు మారి వచ్చిన డొక్కా మాణిక్యవరప్రసాద్ ను అసలు టీడీపీ అధినాయకత్వం ఎందుకు కేర్ చేస్తుంది? అవును.. అసలు ఆయన ఏ నియోజకవర్గంలోనూ ప్రభావం చేయగల నేత కాదు అని అందరికీ తెలుసు. ఏదో గాలి వాటున, సామాజికవర్గం కోణంలో పదవులు పొందారే తప్ప ఆయనకు పట్టున్న ప్రాంతం కూడా ఏదీ లేదు. ఆ విషయం తెలిసిన టీడీపీ నాయకత్వం ఇప్పుడు మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ ను దూరం పెట్టినట్లు తెలిసింది. ఆయన ఎంత గింజుకున్నా పదవి దక్కే అవకాశం లేదంటునన్నారు. గుంటూరు జిల్లాలో ఒకప్పుడు రాయపాటి సాంబశివరావు హవా నడిచేది. రాయపాటి సాంబశివరావు శిష్యుడిగా డొక్కా మాణిక్యవరప్రసాద్ రాజకీయంగా ఎదిగారు. కాంగ్రెస్ హయాంలో మంత్రి పదవిని కూడా దక్కించుకున్నారు. 20024, 2009 లో వరసగా తాడికొండ నియోజకవర్గం నుంచి వరసగా గెలిచారు. అది కూడా నాటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హవాలోనే డొక్కా మాణిక్యవరప్రసాద్ గెలిచారన్నది అక్షర సత్యం. అదే సమయంలో 2009లో మంత్రి పదవి కూడా దక్కించుకున్నారు. రాష్ట్ర విభజన ఆయన కొంపముంచిందనే చెప్పాలి. పోటీ చేయడానికి నియోజకవర్గమే దొరకలేదు. కాంగ్రెస్ లో కొంత కాలం ఉండి తర్వాత టీడీపీలో చేరారు. 2019లో టీడీపీ పత్తిపాడు టిక్కెట్ దక్కించుకున్నా నాటి జగన్ హవాలో ఓటమిని మూటగట్టుకున్నారు. వైసీపీ అధికారంలోకి రావడంతో టీడీపీని వీడి వైసీపీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారు. ఎప్పుడైనా జరగొచ్చుట ఎటు అధికారం ఉంటే అటు... అంతటితో ఊరుకున్నారా? అంటే లేదు. 2024లో మళ్లీ అధికారం టీడీపీకి రావడంతో వైసీపీలో ఎమ్మెల్సీగా ఉన్న డొక్కా మాణిక్యవరప్రసాద్ ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిపోయారు. దీంతో ఆయన పొలిటికల్ గ్రాఫ్ చిన్న పిల్లాడికి కూడా అర్థమయింది. ఎటు అధికారం ఉంటే అటు అడుగులు వేసే డొక్కా మాణిక్యవరప్రసాద్ ను ఇప్పుడు ఎటు కాకుండా పోయారు. టీడీపీలో చేరినా ఆయనకు ప్రయారిటీ లేదు. పైగా ఉన్న సీనియర్ నేతలను పక్కన పెడుతున్న టీడీపీ నాయకత్వం ఇంతోటి నేతకు ఎందుకు ప్రయారిటీ ఇస్తుంది? అందుకే డొక్కా మాణిక్య వరప్రసాద్ రెండు ఎన్నికల్లో విజయంతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఆయన రాజకీయంగా రాయపాటి తో పిచ్చాపాటి మాట్లాడుకోవడం మినహా ప్రస్తుతమున్న పరిస్థితుల్లో చేయగలిగిందేమీ లేదు. భవిష్యత్ కూడా కనుచూపు మేరల్లో కనిపించడం లేదు.

# సైన్యం పేరుతో సైబర్ నేరగాళ్ల టోపి

హైదరాబాద్,: సైబర్ మోసగాళ్లకు అన్నీ అవకాశాలే. ఏ సందర్భం వచ్చినా బ్యాంక్ ఖాతాలు ఇచ్చి డబ్బులు జమ చేయమని ఫోర్స్ చేస్తూ ఉంటారు. ఇప్పుడు భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులను అలాగే క్యాష్ చేసుకోవాలని అనుకుంటున్నారు. ఇందు కోసం వాట్సాప్ ను వినియోగించుకుంటున్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం , పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వాట్సాప్ లో ఒక సందేశం



వైరల్ అవుతోంది. కేంద్ర ప్రభుత్వం భారత సైన్యం కోసం బ్యాంకు ఖాతాను తెరిచిందని, సైన్యానికి సహాయం చేయడానికి ప్రజల నుండి ఆర్థిక సహాయం కోరిందని ఆ వాట్సాప్ సందేశం సారాంశం. ఫేస్‌బుక్, వాట్సాప్ ,మఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ అవుతున్న సందేశంలో కనీసం ఒక్క రూపాయి అయినా జమ చేసి దేశభక్తిని చాటుకోవాలని సూచిస్తోంది. ఈ డబ్బుతో ఆయుధాలు కూడా కొనుగోలు చేస్తామని అందులో పేర్కొన్నారు. ఈ అంశం కేంద్రం దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందిం చింది. అది సైబర్ నేరగాళ్ల కుట్ర అని.. మొత్తం ఫేక్ అని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్ ద్వారా వైరల్ పోస్టుల గురించి ఖండించింది. వాట్సాప్‌లో తప్పుదారి పట్టించే సం దేశం వైరల్ అవుతోందని, అందులో భారత సైన్యాన్ని ఆధునీకరిం చడం, యుద్ధంలో గాయపడిన లేదా అమరవీరులైన సైనికుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాలో ఆర్థిక విరాళాలు ఇవ్వడం గురించి చర్చ జరుగుతోందని పిఐబి తెలిపింది. అలాంటి పోస్టులను నమ్మవద్దని తెలిపింది. నటుడు అక్షయ్ కుమార్ పేరు కూడా ఈ వాట్సాప్ మెసెజ్‌లో ఉపయోగించారు. ఈ ప్రతిపాదనకు అక్షయ్ కుమార్ ప్రధాన ప్రమోటర్‌గా ఉన్నట్లుగా చెప్పుకుంటున్నారని.. అది కూడా పచ్చి అబద్ధమని స్పష్టం చేసింది.తెలంగాణ పోలీసులు కూడా ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రకటన చేశారు.

## సరస్వతి అమ్మవారికి బంగారు గొలుసు ప్రధానం



బాసర, ఏప్రిల్ 30: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చదువుల తల్లి కొలువైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారికి బుధవారం అక్షయ తృతీయను పురస్కరించుకొని నిజామాబాద్ పట్టణం గంగాస్థన్ కు చెందిన జి సుఖేందర్ రెడ్డి సుమారు మూడు లక్షల ఎనభై వేల రూపాయల విలువగల మూడున్నర తులాల బంగారు గొలుసును ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి కి అందజేశారు. అమ్మవారి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి గొలుసును వాడాలని భక్తుడు సూచించాడు. అనంతరం అమ్మవారికి బంగారు గొలుసు ప్రధానం చేసిన జి.సుఖేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. వీరి వెంట ఆలయ ఇన్ స్పెక్టర్ నరేశ్, సిబ్బంది ఉన్నారు.

## ఆపరేషన్ కగార్ పై పెరుగుతున్న

# వ్యతిరేకత



హైదరాబాద్, : 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజం అనేది లేకుండా చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల వేట కొనసాగిస్తోంది. గడిచిన నాలుగు నెలలల్లో వందల మందిని ఎన్‌కౌంటర్ చేయించింది. ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న హత్యాకాండపై వ్యతిరేకత పెరుగుతోంది. మావోయిస్టులు చర్చలకు వస్తామని ప్రకటించినా.. కేంద్రం ఆపరేషన్ కొనసాగించడంపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి సభ వేదికగా పిలుపునిచ్చారు. మరుసటి రోజే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఆపరేషన్ కగార్‌పై కీలక సమావే శం నిర్వహించారు. మాజీ హోం మంత్రి జానారెడ్డితో సమావేశమై ఆపరేషన్ కగార్ అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలంగాణ?ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో మావోయిస్టుల టార్గెట్‌పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లోని కర్రెగుట్టలో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులపై దాడులు చేస్తోంది. ఈ ఆపరేషన్‌లో బాంబు దాడుల ద్వారా వందలాది మంది మావోయిస్టులు మరణిస్తున్నట్లు సమాచారం. ఈ చర్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పాటు పలు పౌర హక్కుల సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ ఆపరేషన్ మానవ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తోందని, సామాజిక సమస్యలను సైనిక చర్యలతో పరిష్కరించలేమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ క్రమంలో తెలంగాణ సీఎం మీడియాతో మాట్లాడుతూ నక్సలిజం సమస్యను సామాజిక కోణంలో పరిశీలించాలని, కేవలం శాంతి భద్రతల సమస్యగా చూడకూడదని స్పష్టం చేశారు. "మావోయిస్టుల భావజాలాన్ని చంపడం సరైన పరిష్కారం కాదు. ఈ అంశంపై జాతీయ స్థాయిలో సమగ్ర చర్చ జరగాలి," అని ఆయన అన్నారు. శాంతి చర్చల కమిటీ సమావేశంలో కూడా ఈ విషయాన్ని ఆయన ఉద్ఘాటించారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, ఈ విషయంపై మంత్రులతో చర్చించిన అనంతరం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని రేవంత్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఈ అంశంపై అంతర్గతంగా చర్చించి నిర్ణయం తీసుకున్న తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం తమ అధికారిక విధానాన్ని ప్రకటిస్తుందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని సీనియర్ నాయకులు, సలహాదారులతో సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ చర్చలు రాష్ట్రంలో నక్సలిజం సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా ఒక ముందడుగుగా భావిస్తున్నారు.ఆపరేషన్ కగార్‌లో అమాయక పౌరులు, గిరిజనులు కూడా బలవుతున్నారని పౌర హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలని, సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించడం ద్వారా మావోయిస్టు ఉద్యమాన్ని నియంత్రించాలని వారు కోరుతున్నారు. ఈ డిమాండ్‌కు మద్దతుగా రాష్ట్రంలోని పలు సామాజి క సంస్థలు, రాజకీయ నాయకులు కూడా గళం విప్పుతున్నారు.

# దామరచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నిరసన



చంద్రుగొండ, ఏప్రిల్ 30 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో బుధవారం రైతులు నిరసన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వడ్లు తీసుకువచ్చి రోజులు గడుస్తు న్నా, కాంటాలు వేయకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. తేమ 17 శాతం లోపు వచ్చినా, క్వింటాకు ఐదు నుండి ఏడు కేజీల వరకు తరుగు పేరుతో కోతలు విధిస్తున్నారని, 7 కేజీలు తారం ఇచ్చిన వారి వద్లనే ఖాతాలు వేసేందుకు మిల్లర్లు అంగీకరి స్తున్నారని, లేనియెడల అట్టి ధాన్యాన్ని తమ మిల్లులో దింపుకోమని బెదిరిస్తున్నట్లు తెలిపారు. అంతా బాగున్న ధాన్యాన్ని లారీలో నుండి దింపుకునేందుకు మిల్లర్లు క్వింటాకు 7 కేజీల వరకు తరుగు పేరుతో డిమాండ్ చేయడం రైతులను నిలుదోపిడి చేయడమేనని విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల ఇబ్బందుల ను ఏ అధికారి గాని, ప్రజా ప్రతినిధులు, నాయకులు పట్టించుకోవ డం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి అధికారులు ఈ విషయమై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి మిల్లు యజమానిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# బేగంపేటలో పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



కమాన్ పూర్ ఏప్రిల్ 30. రామగిరి మండలం బేగంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కీ. శే చిప్ప సంపత్ 11 వ రోజు దశదినకర్మ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సంపత్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థించడం జరిగింది .వారి కుటుంబ సభ్యులకు మన ధైర్యం కల్పించడం జరిగింది తోటి మిత్రుల ద్వారా సేకరణ చేసిన 13000/- రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షులు రోడ్డ బాపన్న , బేగంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఊదరి కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల కుమార్ , బొజ్జ రామ్మూర్తి, బొజ్జ శ్రీనివాస్ , గంధం రమేష్ , బాణాల సత్యనారాయణ, , తీగల రాజమల్లు , శ్రీరాముల కుమార్ యాదవ్, బుర్ర సతీష్, మాదాసి శ్రీనివాస్ ,సీదర్ల రమేష్ , మాదాసి రాజమల్లు, కెక్కర్ల శ్రీనివాస్ , కెక్కర్ల రత్నాకర్ , కెక్కర్ల రమణ, కెక్కర్ల కుమార్, డాక్టర్ సురేష్, బొంతల సదానందం, బొంతల రవి, చొప్పరి సంజీవ్, కొత్తూరి మోహన్ , సుద్దాల కిరణ్ , నాగవెల్లి శ్రావణ్ , మాదాసి శ్రావణ్, రంగం దశరథం , కందుకూరి శ్యామ్,సందెల శ్రీనివాస్ , పాలపండ్ల రమేష్, లక్కార్తి శ్రీనివాస్, ఆడెపు మొగిలి, వేముల కర్ణాకర్, అంకతి కుమార్, ఆరెంద రాజు, ఏట రమేష్ , కట్కూరి కుమార్ , రేగళ్ల లక్ష్మణ్ , జంగపెల్లి శ్రీనివాస్, రేణికుంట్ల సురేష్ , చిప్ప జంపన్న, తదితరులు పాల్గొన్నారు .

## ఆ జిల్లాలో నేటి నుంచి 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు




సంగారెడ్డి : జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెలరోజుల పాటు (మే 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. పోలీసుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతిభద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనాన్ని నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తుల పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మండే ఎండలో కిసాన్ సేవా సమితి సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే



భైంసా : మండే ఎండలో కిసాన్ సేవా సమితి సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. బుధవారం పట్టణంలోని కిసాన్ గల్లీలో కిసాన్ సేవాసమితి ఆధ్వర్యంలో అంబలి పంపిణీ కార్యక్రమన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎండలో పనుల నిమిత్తం వెళ్ళే పలువురు అంబలి తాగి చల్లబడాలన్నారు. ఈ కమిటీ సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గల్లీ ప్రముఖులు పలు సమస్యలు విన్నవించగా అయ్యప్ప ఆలయం వెళ్ళడానికి సీసీ రోడ్, డ్రైనేజీ నిర్మాణానికి 25 లక్షలు, గట్టు మైసమ్మ ఆలయం మెట్ల నిర్మాణం, సీసీ డ్రైనేజీ, షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా వ్యవసాయ పొలాలకు రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానన్నారు. మున్నూరుకాపు కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు ఇస్తానని, పనులు ప్రారంభించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్, కిసాన్ సేవా సమితి అధ్యక్షులు అల్లకొండ సాయినాథ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు మల్లేష్, నాయకులు గాలి రవి, తుమ్మోల్ల దత్తాత్రి, కుంట రాజలింగు, డాక్టర్లు నగేష్, ముత్యంరెడ్డి, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు కాశీనాథ్, కోర్వ చిన్నన, కాశీనాథ్, బండారి దిలీప్, సలహా సభ్యులు శ్రీనివాస్ కాసరోళ్ల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.


జననినాదం

# ఆ బ్రిడ్జి నిర్మాణంతో ఐదు గ్రామాలకు మార్గం సుగమం



ఏన్కూర్ : గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని ప్రధాన సమస్యలు పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి అప్పుడే ఆ గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. మండల పరిధిలోని మేడేపల్లి గ్రామంలో ఎక్కువ కుటుంబాలు గిరిజనులు జీవనం సాగిస్తుంటారు. ఈ గ్రామానికి వెళ్లాలంటే గ్రామం వెలుపల పెద్దవాగు ప్రవేశిస్తుంది. వర్షాకాలం వచ్చిందంటే వాగు పొంగిపొర్లడంతో మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయి జనజీవనం స్తంభించిపోతుంది. ఈ మధ్యకాలంలో మేడేపల్లి గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు కంటికి కనబడేటట్లుగా ఓట్లు బహిష్కరించారు, సమస్యలు సాధించుకున్నారు అనే వార్త దిశ పేపర్లో ప్రచురణ అయ్యింది.దీంతో జిల్లా అధికార యంత్రాంగం గ్రామంలో ఉన్న సమస్యల పై ఫోకస్ పెట్టారు. ఇటీవల కాలంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ ప్రత్యేక చొరవతో జిల్లా ఎంపీ రామ్ సహాయం రఘురామిరెడ్డి చేతుల మీదగా సుమారు నాలుగు కోట్ల రూపాయలు నిధులతో పెద్దవాగు పై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెస్సార్ కన్స్ట్రక్షన్ బ్రిడ్జి పనులను వేగవంతంగా చేసి రానున్న వర్షాకాలంలో గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్రిడ్జి పైన వెళ్లేందుకు పనులను వేగవంతం చేస్తున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో కాలనీ నాచారం, మేడేపల్లి, గంగుల నాచారం తదితర గ్రామాలకు వర్షాకాలం అయినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించవచ్చు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో గ్రామస్తులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.బ్రిడ్జి నిర్మాణంతో వర్షాకాలం ఇబ్బందులు తొలగిపోతాయి.. వర్షా అప్పారావు మేడిపల్లి.. : ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి నిర్మా ణం త్వరలో పూర్తవుతుంది. వర్షాకాలం వచ్చిందంటే మా ఇబ్బందులు అంతా అంతా కాదు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అధికారులు, ప్రజాప్రతినిధులు మా సమస్య పరిష్కరించినారు. వర్షాకాలం గ్రామస్తులు మండల కేంద్రానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెళ్లవచ్చు.

# నెలసరి సరిగ్గా రాని మహిళలు ఈ డైట్‌ను ఫాలో అయితే మంచిది..



### సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి..

పూర్వం స్త్రీలకు హార్మోన్ల సమస్యలు అంతగా ఉండేవి కావు. ఒక్కొక్కరు గంపెడు మంది పిల్లలను సహజసిద్ధంగా ప్రసవించేవారు. కానీ ఇప్పటి తరం వారు తీవ్రమైన హార్మోన్ల సమస్యలతో బాధపడుతున్నారు. నెలసరి సరిగ్గా రావడం లేదు. దీంతో సంతాన లోపం సమస్య మహిళల్లో పెరుగుతోంది. అలాగే చాలా లేటు వయస్సులో పెళ్లిళ్లు జరుగుతున్నాయి. దీనికి తోడు పని ఒత్తిడి, ఆహారం వంటి అనేక కారణాల వల్ల మహిళలలో హార్మోన్ల సమస్య ఏర్పడి నెలసరి సరిగ్గా రావడం లేదు. దీనికి తోడు పీసీవోడీ వంటి సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇవన్నీ సంతానం కలిగేందుకు అవరోధాలుగా నిలుస్తున్నాయి. దీని వల్ల చాలా మంది మహిళలు తమకు సంతానం కలగడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే మహిళల్లో వచ్చే ఈ హార్మోన్ల సమస్యలకు అనేక కారణాలు ఉంటాయి.

**కారణాలు..:** ప్రస్తుతం చాలా మంది స్త్రీలకు థైరాయిడ్ సమస్య వస్తోంది. యుక్త వయస్సులో ఉన్న అమ్మాయిలు థైరాయిడ్ బారిన పడుతున్నారు. ఇది అలాగే కొనసాగుతుండడం వల్ల వారి సంతాన జీవితంపై ప్రభావం చూపిస్తోంది. దీంతో నెలసరి సరిగ్గా రావడం లేదు. అలాగే చాలా మంది ఆహారం, ఇతర కారణాల వల్ల అధిక బరువుతో బాధఫడుతున్నారు. ఇది కూడా హార్మోన్ల సమస్యకు కారణమవుతోంది. పీసీవోఎస్ ఉన్న మహిళల సంఖ్య కూడా పెరుగుతోంది. చాలా మంది మహిళలు పీసీవోఎస్ కారణంగా సంతానాన్ని పొందలేకపోతున్నారు. అయితే ఈ సమస్యలు ఉన్న మహిళలు కచ్చితంగా డాక్టర్‌ను సంప్రదించాలి. వారు తగు పరీక్షలు నిర్వహించి వ్యాధులను నిర్ధారించి అందుకు అనుగుణంగా మందులను రాస్తారు. **ఆహారం ముఖ్యం..:** వైద్యులు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ మహిళలు జాగ్రత్తలు పాటించాలి. కొవ్వు అధికంగా ఉండే ఆహారాలను, తియ్యని లేదా నూనె పదార్థాలను తినకూడదు. ఇవి బరువు పెరిగేలా చేస్తాయి. దీంతో మందులను వాడి కూడా ప్రయోజనం ఉండదు. హార్మోన్ల సమస్యలు తగ్గవు. కనుక ఆహారం విషయంలో కచ్చితంగా నియమాలను పాటించాలి. అలాగే నెలసరి సరిగ్గా వచ్చేందుకు గాను అన్ని పోషకాలు కలిగిన ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా తాజా ఆకుకూరలను వారంలో కనీసం 3 సార్లు తినాలి. రోజూ ఏవైనా రెండు మూడు రకాల పండ్లను తింటుండాలి. తృణ ధాన్యాలు, చిరు ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలి. చియా సీడ్స్, అవిసె గింజలు, గుమ్మడికాయ విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలతోపాటు బాదం, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా వంటి గింజలను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవన్నీ మహిళల్లో నెలసరి సక్రమంగా వచ్చేలా చేస్తాయి. హార్మోన్ల సమస్యలను తగ్గిస్తాయి. దీంతో సంతానం కలిగే అవకాశాలు పెరుగుతాయి. **శారీరక శ్రమ ఉండాలి..:** పనిచేసే మహిళలు అయితే కచ్చితంగా శారీరక శ్రమ ఉండేలా చూసుకోవాలి. కచ్చితంగా రోజూ 30 నిమిషాల పాటు కనీసం వాకింగ్ అయినా చేయాలి. ఇంటి పట్టున ఉండే మహిళలు ఇంట్లో పని మనుషులను పెట్టుకోకుండా తమ పనులను తామే చేసుకుంటే మేలు. దీంతో చాలా వరకు శారీరక వ్యాయామం జరుగుతుంది. ఇది శరీరాన్ని ఫిట్‌గా ఉంచుతుంది. బరువు తగ్గేలా చేస్తుంది. అలాగే థైరాయిడ్ ఉన్న మహిళలు కచ్చితంగా రోజూ డాక్టర్ సూచించినట్లుగా మందులను వాడాలి. థైరాయిడ్ మెడిసిన్‌ను వాడడం ఎట్టి పరిస్థితిలోనూ ఆపకూడదు. డాక్టర్ చెబితే తప్ప ఆ మందులను వాడడం మానేయకూడదు. ఇలా అన్ని రకాల సూచనలు పాటిస్తూ డైట్‌ను ఫాలో అయితే కచ్చితంగా మహిళల్లో ఉండే హార్మోన్ల సమస్యలు తగ్గుతాయి. నెలసరి సరిగ్గా వస్తుంది. దీంతో సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

# ఉపాధి కూలీల వేతనాలలో కోత విధిస్తే సహించేది లేదు



**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**

మంథని ప్రతినిధి,ఏప్రిల్ 30: ఉపాధి కూలీల వేతనాలలో కోత విధిస్తే సహించేది లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అన్నారు. బుధవారం ముత్తారం మండలం హరిపురం గ్రామంలో జరుగుచున్న ఉపాధ హామీ పని ప్రదేశాలను సందర్శించి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ ఉపాది కూలీలు అడవిలోని గుట్టపైన బండరాళ్ల మధ్యన పనిచేస్తున్నారని అధికారులు పెట్టే కొలతల ప్రకారం కూలీలు పనిచేయలేకపోతున్నారని కూలి గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మండల స్థాయి ఉపాధి హామీ అధికారులు కూలీల వేతనాలలో కోతల విధిస్తున్నారని శ్రమను నమ్ముకొని రెక్కలను ముక్కలుగా చేసి ఎర్రటి ఎండలో బండరాల మధ్య శ్రమిస్తున్న కష్టజీవుల వేతనాలలో కోత విధిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే చెరువులలో పూడికతీత పనులను చేపట్టాలని కూలీలకు రోజువారి వేతనం 600 రూపాయలు ఇచ్చి పని దినాలు 200 రోజులు పెంచి కొలతలను తగ్గించి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు కుమార్ తో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిపై వాకర్స్ వార్...!

- **డిస్ట్రిక్ట్ 302 క్యాబినెట్ మీట్ లో మతోన్మాదం పై నిరసన**
- **అశ్రు నివాళి అర్పించిన వాకర్స్**
- **అసోసియేషన్ల బలోపేతానికి కృషి**



తిరుపతి,ఏప్రిల్ 29: మానవత్వం లేని పాక్ మతోన్మాద ఉగ్రవాదం పై డిస్ట్రిక్ట్ 302 వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ మీట్ లో వాకర్స్ సభ్యులు వార్ ప్రకటించారు. మంగళవారం తిరుపతి జిల్లా పుత్తూరు లోని వాకర్స్ అసోసియేషన్ కార్యాలయంలో వాకర్స్ గవర్నర్ ఆర్ మాధవ నాయుడు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు ఆధ్వర్యంలో క్యాబినెట్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా కాశ్మీర్ ఘటనకు అశ్రు నివాళి అర్పించి, పాక్ ఉగ్రవాద మతోన్మాదం పై నిరసన వ్యక్తం చేశారు. కాశ్మీర్ ప్రహల్గాంలో పర్యాటకులను పాక్ ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్యగా అభివర్ణించారు. డిస్టిక్ 302 ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని అన్ని వాకర్స్ అసోసియేషన్ లో సకాలంలో ఎన్నికలు నిర్వహించి, ఇంటర్నేషనల్ వాకర్స్ నియమ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. సకాలంలో సభ్యత్వాలు పూర్తిచేసి, వాకర్స్ క్లబ్ బైలాస్ ప్రకారం ప్రతి సభ్యుడు వ్యవహరించాలన్నారు. నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత వాకర్స్ గవర్నర్ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకుల సమక్షంలో బాధ్యతలు తీసుకోవాలన్నారు. జూన్ నెల 29న జరగనున్న వాకర్స్ ఇంటర్నేషనల్ సమావేశాన్ని దిగ్విజయం చేయడానికి చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి సుదీర్ఘ%శీ%గా చర్చించారు. తిరుపతిలో జరగనున్న వాకర్స్ మీట్లో అన్ని వాకర్స్ అసోసియేషన్లు, క్లబ్బులు భాగస్వామ్యమై ఐకమత్యంతో విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో గవర్నర్ రావెళ్ల మాధవ నాయుడు, ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి రాజు, వాకర్స్ క్లబ్ నేతలు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, చల్లా ముని కృష్ణయ్య, కృష్ణంరాజు, కేఎల్ మూర్తి,రామచంద్ర రాజు, వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు సాంబశివారెడ్డి, సుకుమార్ రాజు, సభ్యులు చంద్రమోహన్, నిరంజన్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# తులసి ఆకులతో కషాయం ఇలా తయారు చేసి తరచూ తాగండి..

### ఎన్నో వ్యాధులను తగ్గించుకోవచ్చు..



సీజన్లు మారినప్పుడు సహజంగానే చాలా మందికి దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తుంటాయి. కొందరు జ్వరంతో కూడా బాధపడుతుంటారు. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే ఇలాంటి చిన్నపాటి అనారోగ్య సమస్యలు రాకుండా ముందుగానే జాగ్రత్త పడవచ్చు. కరోనా సమయంలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై కోవిడ్ మహమ్మారి ఎలాంటి ప్రభావం చూపించిందో అందరికీ తెలిసిందే. కనుక ఎప్పుడైనా సరే ఇమ్యూనిటీ పవర్ అధికంగా ఉంటే రోగాలకు ఎలాంటి భయం చెందాల్సిన పనిలేదు. ఈ క్రమంలోనే రోగ నిరోధక శక్తిని పెంచే ఒక కషాయం గురించి ఇప్పుడు తెలుసుకుందాం. దీన్ని తయారు చేయడం చాలా సులభం. మన వంట ఇంట్లో లభించే పదార్థాలతోనే సహజసిద్ధంగా ఈ కషాయాన్ని తయారు చేసి తరచూ తాగవచ్చు. దీంతో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఇక ఆ కషాయం ఎలా తయారు చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.తయారీ ఇలా..: నాలుగు గ్లాసుల నీటిలో అర టీస్పూన్ పసుపు, ఒక చిన్న దాల్చిన చెక్క ముక్క, నాలుగైదు తులసి ఆకులు, కొన్ని మిరియాలు, 2 లవంగాలు, కొద్దిగా వాము, యాలకులు వేసి ఆ నీటిని స్టవ్‌పై పెట్టి బాగా మరిగించాలి. నీరు 2 గ్లాసులు అయ్యే వరకు మరిగిస్తే చిక్కని కషాయం రెడీ అవుతుంది. దీన్ని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. ఈ కషాయం చేయడం చాలా సులభం. ఒకసారి తయారు చేసి 4 రోజుల వరకు నిల్వ చేసి దాన్ని రోజూ కాస్త వేడి చేస్తూ తాగవచ్చు. ఇందులో వాడే పదార్థాలు అన్నీ సహజసిద్ధమైనవే. కనుక ఈ కషాయాన్ని తాగితే మనకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండవు. ఈ కషాయాన్ని తాగితే అనేక ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. రోగ నిరోధక శక్తికి..: తులసి కషాయాన్ని తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాటం చేస్తుంది. ముఖ్యంగా సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ సమస్యల నుంచి బాధపడుతున్న వారు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడే బదులు ఈ కషాయాన్ని తయారు చేసి రోజుకు 2 సార్లు తాగితే ఫలితం ఉంటుంది. తులసి కషాయాన్ని సేవిస్తుంటే గొంతు, ఊపిరతిత్తుల్లో ఉండే కఫం పోతుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకి పోయి గాలి సరిగ్గా ఆడుతుంది. ఊపిరితిత్తుల వాపు తగ్గుతుంది. ఈ కషాయంలో విటమిన్లు ఎ, సి, కె అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.జీర్ణ సమస్యలకు..: తులసి కషాయాన్ని తాగడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం ఎంతో మేలు జరుగుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఆకలి పెరుగుతుంది. తులసి కషాయాన్ని తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గి మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఈ కషాయాన్ని తాగడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఈ కషాయం ఎంతో మేలు చేస్తుంది. ఈ కషాయాన్ని తరచూ సేవిస్తుంటే నోట్లోని బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా తులసి కషాయంతో అనేక లాభాలను పొందవచ్చు.

# అనంతపురంలో 'అమ్మ రాజీనామా' కథ..

### పాపకు ఏమీ కాని ఓ తల్లి లేఖ

అనంతపురం , ఏప్రిల్ 30, : అమ్మ రాజీనామా.. ఇది ఒక సినిమా పేరు.. కానీ రియల్ లైఫ్‌లోనూ ఓ తల్లి అమ్మ పదవికి రాజీనామా చేసింది. కొన్ని అనివార్య కారణాలతోనే అమ్మ పదవికి న్యాయం చేయలేకపోతున్నానని.. పొత్తిళ్లలో ఉండాల్సిన తన పసిపాపను తీసుకెళ్లి రోడ్డు పక్కన వదిలేసింది. శిశువుకు చక్కగా స్నానం చేయించి ఓ బేబీ బెడ్‌లో పడుకోబెట్టి రోడ్డు పక్కన ఉంచింది. తాను అమ్మ పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ఓ లేఖను రాసి.. అందులో తన పాపను రోడ్డుపై ఎందుకు అలా అనాథగా వదిలి వెళ్లాల్సి వచ్చిందో వివరించింది. ఆ లేఖలో చివరిగా రాసిన ఐదు పదాలు ఎమోషనల్‌గా ఉన్నాయి.అనంతపురంలోని విజయనగరం కాలనీ అది.. అప్పుడే పుట్టిన ఆడ శిశువును రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారు. పసికందు ఏడుపు విని అక్కడికి వెళ్లిన స్థానికులు చిన్నారిని అక్కున చేర్చుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు పాపను తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్చారు.. ఆ తర్వాత ఐసీడీఎస్ అధికారులు అక్కడికి వచ్చారు. చిన్నారిని తమ సంరక్షణలో ఉంచేందుకు తీసుకెళ్లారు. అయితే శిశువు దగ్గర తల్లిదండ్రులు రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.ఆ లేఖలో.. 'ప్రియమైన మేడం, సార్ గారికి నా నమస్కారాలు.. నా కూతుర్ని నేను పోషించలేను.. మీరే నా కూతురికి ఒక మంచి జీవితం ఇవ్వాలని కోరుకుంటూ.. మీ దగ్గర వదిలి వెళ్లిపోతున్నాను. తన జీవితం బాగుండాలి.. తనని మీరే బాగా చూసుకోవాలని వేడుకుంటున్నాను. నేను చనిపోతున్నాను. నా కూతుర్ని బాగా చూసుకోండి సార్ ప్లీజ్.. ఒక తల్లిగా నా ఆవేదన.. పాపకి ఏమీ కాని ఓ తల్లి' అంటూ ఓ నోట్‌ను ఆ చిన్నారి పాప పక్కనే వదిలేసి వెళ్లారు. పాపను రోడ్డు పక్కన వదిలేసి ఈ లేఖ ఉంచింది ఎవరు అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.. దగ్గరలోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించే పనిలో ఉన్నారు. అలాగే అనంతపురం పోలీసులు పాప గురించి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న స్థానికుల్ని అడిగి తెలుసుకుంటున్నారు.

# సాకేకు ప్రమోషన్



అనంతపురం, ఏప్రిల్ 30, : 2024 ఎన్నికల ఫలితాలతో డీలాపడిన వైసీపీలో పునరుత్తేజం తెచ్చేందుకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీలో పదవుల భర్తీ చేపడుతున్నారు. క్షేత్ర స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మించాలని భావిస్తున్న వైఎస్ జగన్.. ఆ క్రమంలో పలు స్థానాలకు ఇంఛార్జులను, సమన్వయకర్తలను నియమిస్తున్నారు. తాజాగా శింగనమల నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్తగా మాజీ మంత్రి సాకే శైలజానా థ్‌ను.. వైఎస్ జగన్ నియమించారు. 2024 ఎన్నికల్లో శింగనమల నియోజకవర్గం నుంచి వీరాంజనేయులును వైఎస్ జగన్ బరిలో నిలిపారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన జొన్నలగడ్డ పద్మావతిని కాదని.. వీరాంజనేయులను బరిలో దింపారు. టిప్పర్ డ్రైవర్‌గా పనిచేసిన నేపథ్యం ఉన్న వీరాంజనేయులుకు టికెట్ ఇవ్వటం అప్పట్లో చర్చనీ యాంశమైంది. అయితే టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ చేతిలో వీరాంజనేయులు ఓటమి పాలయ్యారు.అయితే తాజా రాజకీయ పరిస్థితుల్లో సాకే శైలజానాథ్‌ను శింగనమల వైసీపీ ఇంఛార్జిగా జగన్ నియమించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన సాకే శైలజానాథ్ 2025 ఫిబ్రవరిలో వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. అప్పటి నుంచి వైసీపీ తరుపున కూటమి ప్రభుత్వ విధానాలపై గళమెత్తుతున్నారు. తాజాగా ఆయనకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగిస్తూ జగన్ నిర్ణయించుకోవడం విశేషం. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ద్వారా సాకే శైలజానాథ్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. శింగనమల నుంచి 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీచేసి విజయం సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా కూడా పనిచేశారు.అయితే రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో కాంగ్రెస్ పరిస్థితి దిగజారింది. ఎన్నికల్లో అన్ని స్థానాల్లో అభ్యర్థులను కూడా బరిలో దింపలేని పరిస్థితికి చేరుకుంది. అయినప్పటికీ సాకే శైలజానాథ్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. 2022లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా సాకే శైలజానాథ్ పనిచేశారు. అయితే 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు శైలజానాథ్ టీడీపీలో చేరతారనే ప్రచారం జరిగింది. జేసీ దివాకర్ రెడ్డిని కలవడంతో సాకే శైలజానాథ్ టీడీపీలో చేరబోతున్నారంటూ వార్తలు వచ్చాయి. అయితే ఆయన కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శింగనమల నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో వైఎస్ జగన్‌ను కలిసిన సాకే శైలజానాథ్ వైసీపీలో చేరారు. ఇప్పుడు శింగనమల వైసీపీ ఇంఛార్జిగా నియమితులయ్యారు.

# బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్ రూరల్,ఏప్రిల్30 : బసవేశ్వరుడు గొప్ప సంఘ సంస్కర్త, సామజిక తత్వవేత, విశ్వగురువు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నా రు. వీరశైవ సమాజం అధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బసవ జయంతి వేడుకలకు అయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని మల్లికార్జున కాలనీలో గల బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ..కుల, మత, వర్ణ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుడు అన్నారు.అదేవిధంగా వీరశైవ సమాజం షాద్‌నగర్ అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్, గౌరవ అద్యక్షుడు బస్వం, ప్రదాన కార్యదర్శి పట్వారి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ.. లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది, చిన్నతనం లోనే శివపురణాం గాదాలను అవగతం చేసుకన్న మహనీయుడు బసవేశ్వరుడు అన్నారు. అయన సూచించిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. విశ్వగురువు బసవేశ్వరుడి జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం వీరశైవుల సహకరంతో ఘనంగా నిర్వహిస్తుడటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, మాజీ కౌన్సిలర్ చింటు, వీరేశం, వీరశైవ సమాజం, సభ్యులు పాల్గొన్నారు.

# సినిమా

## చిన్నగా ఉన్నప్పుడే నన్ను అలా అడిగారు..





జబర్ధస్త్ షోతో పాపులర్ అయిన వారిలో రీతూ చౌదరి ఒకరు. ఆమె పలు సీరియల్స్, టీవీ షోస్ కూడా చేసింది. ఇప్పుడు యూట్యూబ్ వీడియోలతో పాటు పలు టీవీ షోలలో మాత్రమే సందడి చేస్తుంది. ఇక సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో రచ్చ చేస్తుంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ఈ క్రమంలో కాస్టింగ్ కౌచ్‌పై కూడా నోరు విప్పింది. తాను పదో తరగతి చదువుతున్నప్పుడే అవకాశాల కోసం ట్రై చేసిందట. ఖమ్మంలో ఉండే తాను సీరియల్ ఆడిషన్ కోసం వాళ్ల నాన్నతో కలిసి హైదరాబాద్ వచ్చిందట. అయితే ఆడిషన్ అయ్యాక మేనేజర్ వచ్చి ఒక సీరియల్ యాక్టర్ పేరు చెప్పి అతనితో అలా ఉంటేనే అవకాశం వస్తుందని అన్నాడట.నువ్వు ఎవరిని తీసుకురావొద్దు, ఒక్కదానివే రావాలని చెప్పాడట. నాకు అప్పుడు వెలగలేదు. చిన్నపిల్లగా ఉన్నప్పుడే నన్ను అలా అడిగారు. సీరియల్ యాక్టర్ అలాంటి వాడా అని షాక్ అయ్యాను. ఇక నా కెరీర్ మొదలయ్యాక ఆ ఫేమస్ సీరియల్ యాక్టర్ తోనే ఓ సీరియల్ లో నటించాను. అప్పుడు ఆ యాక్టర్ ని.. ఆ సంఘటన గురించి అడగాలి అని అనుకున్నా కాని అడగలేకపోయాను. ఆ తర్వాత నాకు మళ్లీ అలాంటి సమస్య ఎదురు కాలేదు అని పేర్కొంది రీతూ చౌదరి. ఒకప్పుడు ట్రోల్స్, కామెంట్లని చాలా సీరియస్‌గా తీసుకునేదాన్ని. కానీ ఇప్పుడు ఏదైనన లైట్. నాన్న ఉన్నప్పుడు నాకు ఇవేం తెలియవు. అన్ని నాన్ననే చూసుకునేవారు. మా అమ్మానాన్నలది లవ్ మ్యారేజ్. మా అమ్మని చాలా అపురూపంగా నాన్న చూసుకున్నారు. నన్ను బాగా చూసుకునేవారు. ఉదయం షూటింగ్ ఉందంటే నా కన్నా ముందు లేచి జ్యూస్, ఫుడ్ ప్రిపేర్ చేసి ఇచ్చేవారు. నాన్న నాతో ఒక ఫ్రెండ్‌లా ఉండేవారు. నాన్నని నేను ఒరేయ్ అని పిలుస్తా. మందు కూడా కలిసి కొట్టాం. అంత కూల్‌గా ఉంటారు నాన్న. ఇప్పుడు నాన్న లేకపోయే సరికి చాలా బాధగా ఉంది. నా ఫ్యామిలీని నేనే చూసుకోవాలని అర్థమైంది. నాన్న చనిపోయినప్పుడు మా ఇంట్లో కూర్చొని బంధువులు నవ్వుకోవడం చూసి నాకు రియాలిటీ అర్థమైంది. నాన్న నన్ను ఏ రోజు ఇలా ఉండు అలా ఉండు అని చెప్పలేదు. టోర్న్ జీన్స్, క్రాప్ టాప్స్ ఇలా నాకు నచ్చిన బట్టలు నేను వేసుకుంటా.. గుడికి వెళ్తే చీర కట్టుకుంటా, పబ్‌కి వెళ్తే ట్రెండీ డ్రెస్ వేసుకుంటా.. నా జీవితం నాకు నచ్చినట్లు నేనుంటా, ఎవరికి సమాధానం చెప్పాల్సిన పనిలేదు అని రీతూ పేర్కొంది.



## ఇద్దరు బన్నీలు.. ముగ్గురు హీరోయిన్లు?



'పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ స్థాయి ఆకాశమంత ఎత్తుకు చేరుకుంది. ఆయన సినిమా బడ్జెట్ కూడా వందలకోట్లకు చేరింది. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో బన్నీ నటించనున్న సినిమాకు బడ్జెట్ 600కోట్ల పై మాటేనట. సైన్స్ ఫిక్షన్ నేపథ్య కథాంశంతో తెరకెక్కనున్న ఈ చిత్రంలో విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్ద పీట వేయనున్నారు. ఇందులో భాగంగానే అంతర్జాతీయ గ్రాఫిక్స్ కంపెనీలు ఈ సినిమాకోసం పనిచేస్తున్నాయి. కథ ప్రకారం బన్నీ ఇందులో ద్విపాత్రాభినయం చేస్తున్నట్టు తెలుస్తున్నది. అదే నిజమైతే అల్లు అర్జున్ అభిమానులకు కన్నుల పండుగే. ఇదిలావుంటే ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలకు స్థానం ఉన్నదట. ఇప్పటికే ఓ కథానాయికగా జాన్వీకపూర్ పేరు బలంగా వినిపిస్తున్నది. మరో కథానాయికగా మృణాల్ ఠాకూర్‌ని తీసుకున్నారని వినికిడి. మృణాల్ కూడా ఈ విషయాన్ని చూచాయగా ఇటీవల ధృవీకరించింది. ఇప్పుడు మూడో హీరోయిన్‌గా అనన్య పాండే పేరు వినిపిస్తుంది. నిజంగా ఈ ముగ్గురూ కథానాయికలైతే.. సినిమా కలర్‌ఫుల్‌గా ఉంటుందని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఈ పానిండియా సినిమాను సన్ పిక్చర్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

## ఎలా ఉండే మహేష్ .. ఎలా అయిపోయాడు..





సూపర్ స్టార్ మహేష్ బాబు టాలీవుడ్ స్టార్ హీరోలలో ఒకరు. ఆయన గ్లామర్‌కి ఎవరైన ఫిదా కావల్సిందే. కృష్ణ నటవారసుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మహేష్ తనదైన నటనతో స్టార్ హీరోగా ఎదిగాడు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు తన 29వ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇండియన్ సినిమా చరిత్రలోనే రాజమౌళి ఈ చిత్రాన్ని అత్యంత భారీ చిత్రంగా రూపొందిస్తున్నారు. ఏకంగా 1000 కోట్ల బడ్జెట్ లో ఈ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ మూవీతని ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా రాజమౌళి అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. అయితే రాజమౌళి సినిమాలో హీరో లుక్ గత సినిమాల కన్నా భిన్నంగా ఉంటుందనే విషయం మనకు తెలిసిందే. ఇప్పుడు మహేష్ బాబు లుక్ ఎలా ఉంటుందనే చర్చ గత కొన్ని రోజులుగా నడుస్తుంది. ఈ క్రమంలో మహేష్ బాబు లేటెస్ట్ లుక్ లీక్ అయింది. ఇందులో హెయిర్, గడ్డం పొడవుగా కనిపిస్తున్నాయి. లేటెస్ట్ లుక్ మాత్రం ఫ్యాన్స్ కి షాకింగ్‌గా ఉంది. అసలు అక్కడ ఉన్నది మహేష్ బాబా, ఇంకెవరా అని ఒక్కసారి ఆలోచనలో పడ్డారు సూపర్ స్టార్ ఫ్యాన్స్ . ఎంతో హ్యాండ్సమ్‌గా కనిపించే మహేష్ ఈ లుక్ లో బీస్ట్ లాగా ఉన్నాడని, గుర్తు పట్టకుండా మారాడని కొందరు కామెంట్ చేస్తున్నారు. కొందరు ఫ్యాన్స్ అయితే మహేష్ లుక్ చూసి సింహాన్ని దగ్గర నుంచి చూస్తున్నట్లు ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏది ఏమైన కూడా మహేష్ లుక్ సోషల్ మీడియాలో వైల్డ్ ఫైర్ లాగా వ్యాపించింది. ఇక సినిమా విషయానికి వస్తే చిత్రాన్ని రాజమౌళి ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఆఫ్రికా అడవుల్లో మహేష్ తిరుగుతూ ప్రాణాంతక వ్యాధికి మెడిసిన్ తీసుకువచ్చే కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు అర్ధం అవుతుంది. రామాయణంలో లక్ష్మణుడిని కాపాడేందుకు హనుమంతుడు సంజీవని పర్వతాన్ని తీసుకువస్తారు. ఆ పాయింట్ ఇన్స్పిరేషన్ తో విజయేంద్ర ప్రసాద్ ఈ కథ రాసినట్లు చెప్పుకొస్తున్నారు. ఒడిశాలో తొలి షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం రెండో షెడ్యూల్ మరి కొద్ది రోజులలో జరుపుకోనుంది.

## 'బలగం' వేణుకి 'ఎల్లమ్మ' కష్టాలు.. మోక్షమెప్పుడో?



%వశ్రీశ్రీఖఎఖ వీశీజఅవ% ఎ 'బలగం' చిత్రంతో విమర్శకుల ప్రశంసలందుకున్న దర్శకుడు వేణు యెల్దండి. తన తదుపరి చిత్రం కోసం కసరత్తులు ప్రారంభించిన విషయం తెలిసిందే. వేణు తదుపరి చిత్రంగా 'ఎల్లమ్మ' అనే చిత్రం రాబోతుండగా.. ఈ సినిమాలో కథానాయకుడిగా నితిన్ నటిస్తున్నాడు. ఈ చిత్రానికి దిల్ రాజు నిర్మాత. తెలంగాణ నేపథ్యంలో గ్రామదేవతల చుట్టూ తిరిగే సోషల్‌డ్రామా ఇదని సమాచారం.

అయితే ఈ సినిమాకు ఇప్పటివరకు కథానాయిక ఒకే అవ్వలేదు. మొదట ఈ మూవీలో సాయిపల్లవిని ఎల్లమ్మ కోసం అనుకున్నారు. సాయి పల్లవి కూడా కథలోని కొత్తదనం, భావోద్వేగాలు నచ్చడంతో వెంటనే ఒకే కూడా చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అయితే అనుకొని కారణాల వలన సాయి పల్లవి మధ్యలోనే తప్పుకుంది. అనంతరం కీర్తి సురేష్‌ని ఎల్లమ్మ కోసం సంప్రదించగా.. పాత్ర బాగా ఉన్న డేట్స్ కుదరకపోవడంతో చేయలేనని చెప్పిందంట.. ఆ తర్వాత శ్రీలీలని తీసుకుందామంటే నితిన్‌తో ఇప్పటికే రెండు సినిమాలు చేయడంతో వద్దనుకున్నారు మేకర్స్. అయితే తాజాగా మళ్లీ హీరోయిన్‌ని వెతికే పనిలో పడ్డారు మేకర్స్. ఒక అణచివేతకు గురైన సమాజానికి చెందిన పాడే బృందం యొక్క భావోద్వేగ ప్రయాణాన్ని అన్వేషించేదే ఈ సినిమా అని తెలుస్తుంది. కథ వారి ఆకాంక్షలను, పోరాటాలను చిత్రీకరిస్తుంది. ఈ చిత్రం కథ ఆధ్యాత్మిక అంశాన్ని జోడించి యెల్లమ్మ దేవత చుట్టూ కేంద్రీకృతమై ఉంది అని అందుకే సరైన కథానాయిక కోసం వేణు వెతుకుతున్నాడని సమాచారం.

## 'రాధే శ్యామ్' దర్శకుడితో వరుణ్ తేజ్ మూవీ.?



టాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన మెర్లపాక గాంధీ దర్శకత్వంలో ఒక హర్రర్–కామెడీ చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'కొరియన్ కనకరాజు' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా ఈ ఇండో–కొరియన్ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నాయి. ఇదిలావుంటే.. తాజా సమాచారం ప్రకారం వరుణ్ తేజ్ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశలు ఉన్నట్లు తెలుస్తుంది. టాలీవుడ్ దర్శకుడు రాధాకృష్ణతో కలిసి పనిచేయడానికి ఆయన సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాధాకృష్ణ గతంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'రాధే శ్యామ్' చిత్రానికి దర్శకత్వం వహించారు. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. 'రాధే శ్యామ్' విడుదల తర్వాత రాధాకృష్ణ తన తదుపరి చిత్రం గురించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఇప్పుడు వరుణ్ తేజ్‌కు ఆయన ఒక అందమైన ప్రేమకథను వినిపించారని సినీ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. ఈ కథ వరుణ్ తేజ్‌ను ఎంతగానో ఆకట్టుకుందని సమాచారం. ప్రస్తుతానికి ఇది కేవలం ఊహాగానం మాత్రమే. ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుందో అధికారికంగా తెలియాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, వరుణ్ తేజ్ మరియు రాధాకృష్ణ కాంబినేషన్‌లో ఎలాంటి చిత్రం వస్తుందో చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.